జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :21 పేజీలు 8 వెల : 5 ఆదివారం 12 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489




## రాష్ట్రంలో అంతటా కల్తీమయం

విద్యాంధ్ర కాస్తా మద్యాంధ్రగా మార్పు

మహిళలంటే కూటమి నేతలకు గౌరవం లేదు

వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



# నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభం

మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు మాటామంతీ

అమరావతి: మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడూ చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తానూ పని చేస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళు_న్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్ లో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు.



## ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు

అమరావతి:ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు.

కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.



## పదేళ్లలో కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

అయినా రికార్డుస్థాయిలో ధాన్యం ఉత్పత్తి

కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు

ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం

హరీష్ రావు అబద్ధాల ప్రచారంమానుకోవాలి

మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్

## దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత

చిత్తూరు: దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేద్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు.





## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు



## ప్రధాని మోడీతో రామ్ చరణ్ దంపతుల భేటీ

హైదరాబాద్: భారత ప్రధాని నరేంద్రమోదీని సినీ నటుడు రామ్‌చరణ్ దంపతులు కలిశారు. అనిల్ కామినేని సారథ్యంలో వరల్డ్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో ప్రధానితో సమావేశమైన చరణ్, ఉపాసన, అనిల్ కామినేనిలు లీగ్‌కు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి జ్ఞాపికతో పాటు, ప్రత్యేకంగా తయారు చేయించిన విల్లును మోదీకి అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్‌చరణ్ పంచుకుంటూ, 'పీఎం మోదీజీ మార్గ నిర్దేశకత్వర, క్రీడలపై ఆయనకున్న ఆసక్తి విలువిద్యను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఉపకరిస్తుంది. అథ్లెట్స్ అందరికీ శుభాకాంక్షలు. ఈ క్రీడలో మరింత మంది వచ్చి చేరతారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు.



## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి

ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి

జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం

సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు.

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ



మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ

వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి

మండిపడ్డ కొండా సురేఖ దంపతులు



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

అరట్టై ఉపయోగించండి

పిటిషనర్‌కు సుప్రీం సలహా

ఉదయం

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక



న్యూఢిల్లీ: దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# వాట్సాప్ లేకుంటే ఏమి...?

న్యూఢిల్లీ: వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అర్ట్టై పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్ట్టై వాడొచ్చు కదా అని సూచించింది.

తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరపు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ దయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటి? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్య స్వదేశీ యాప్ 'అర్ట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్ట్టైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్ట్టై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

హైదరాబాద్: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

# పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది



హనుమకొండ: తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ



వరంగల్: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో అంతటా కల్తీమయం

విశాఖపట్టణం: రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండిపడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మధ్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్ధమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపులు కోసం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్ట్రాన్ని చీప్ మినిష్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీప్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్ట్రాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్థమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యాంధ్రప్రదేశ్, వైద్యాంధప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

# బిసి రిజర్వేషన్లపై సుప్రీంను ఆశ్రయించండి



**ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత**

హైదరాబాద్: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లుల చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై యోచిస్తోంది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల పక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైనందున హైకోర్టు జోక్యం సరికాదని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించనుంది.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

**సిఎం రేవంత్‌కు చిన్నారెడ్డి లేఖ**

హైదరాబాద్: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు. దంఈఓత నిరుద్యోగులకు ఊరట దక్కుతుందని అన్నారు. అలాగే అవసరమున్నచోట ప్రభుత్వమే రిక్రూట్ చేసుకోవచ్చన్నారు.

## కల్తీ మద్యానికి కర్త,కర్మ, క్రియ జగన్

అమరావతి: గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారటానికి కర్త, కర్మ, క్రియ జగనే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహిస్తూ, కల్తీ మద్యానికి మూల విరాట్ కూడా జగనే అని అన్నారు. జగన్ దాయాదులైన వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి సౌత్ ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేస్తున్నారనేది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ వ్యాపార బినామీలు అవునా, కాదా? అని నిలదీశారు. దాయాదుల మద్యం వ్యాపారంలో కల్తీ జరుగుతోందని సౌత్ ఆఫ్రికా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనేది నిజం కాదా అని అన్నారు. వైసీపీ కోవర్ట్ జయచంద్రా రెడ్డి.. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి క్యాంప్‌లో తలదాచు కున్నారనేది నిజం కాదా అని మరో ప్రశ్న సంధించారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే, ఆ కేసును తప్పుదారి పట్టించింది మీరు కాదా? మీ పార్టీ నాయకుడు మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే, అతన్ని ఎందుకు సస్పెండ్ చేయలేదు? గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో మీ నాయకులు కాకాణి గోవర్ధన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యంలో భాగస్వాములైనది నిజం కాదా? వారిపై కేసులు ఉన్నది నిజం కాదా? వారిపై మీ పార్టీ తరపున

క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీ పార్టీ కోవర్ట్ అయిన జయచంద్రా రెడ్డిపై ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. జయచంద్రా రెడ్డి ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నాడో మీకు తెలియదా, జగన్ గారు? మీరు ముఖ్యమంత్రిగా ఉండగా మీరు సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబ్‌లు నిర్ధారించింది నిజం కాదా? బాధ్యులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదు? నిన్న ఏలూరులో మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోతే, అది కల్తీ మద్యంగా ప్రచారం చేశారు. అది కల్తీ మద్యం కాదని ఆర్ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ నిర్ధారించింది. దీనిపై మీ సమాధానం ఏమిటి జగన్? కల్తీ మద్యం సరఫరాకు మూలవిరాట్ మీరే అని మేము చెబుతున్నాం. దీనిపై బహిరంగ చర్చకు మీరు సిద్ధమా?' అంటూ జగన్‌పై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం కురిపించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# అక్టోబర్ 14న తెలంగాణ బంద్..?



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు. రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తమకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 14వ తేదీన తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్ అయ్యే అవకాశం ఉండడంతో విద్యార్థులకు మరో సెలవు లభించే సూచనలు కనిపిస్తున్నాయి.

హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు. రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ప్రకటన విడుదలయ్యాక ఎన్నికల ప్రక్రియను ఆపరాదన్న సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు వాయిదా వేయడం దురదృష్టకరం. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలుగుతోంది. బీసీల ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి దెబ్బతీశారు. మా నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు. రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. హైకోర్టు ఇచ్చిన స్టేపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

బీసీ రిజర్వేషన్లు కల్పించలేని పక్షంలో రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ పోరాటాన్ని మండల్ కమిషన్ ఉద్యమం తరహాలో ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఊరూరా నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపడతామని తెలిపారు. అన్ని సంఘాల ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ తరహాలో అక్టోబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా బంద్ జరుగుతుందని వెల్లడించారు.

ఈ తెలంగాణ బంద్‌కు మద్దతు తెలపాలని ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఇతర ప్రజా ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాస్తారోకోలతో దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుందని, బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్. కృష్ణయ్య ప్రకటించారు.

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆందోళనలు ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. అక్టోబర్ 14న జరగబోయే ఈ బంద్ తెలంగాణలో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## స్థానిక ఎన్నికల లబ్ధి పొందడం కోసం దోబూచులాటాడుతుంది.?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కాంగ్రెస 45 సంవత్సరాల పైబడి ఈ దేశాన్ని అనేక రాష్ట్రాలని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు కూడా బీసీ రిజర్వేషన్ గురించి గానీ బీసీలకు న్యాయం చేయాలని గాని, బీసీలు అభివృద్ధి చేయాలని గాని బీసీలకు చట్టాల్లో అవకాశం కల్పించాలని ఎక్కడ చేసిన సందర్భం లేదు.? మరి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో లబ్ధి పొందడం కోసం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పేసి జీవో నెంబర్ 9, తీసుకొచ్చేసి, వెనక వైపు నుండి పాలించే నాయకులే స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరగకుండా, తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయించి, అడ్వకేట్లు పెట్టించి వారే స్టే తీసుకొచ్చి దొంగాట ఆడుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే రిజర్వేషన్లు ఇచ్చే అవకాశం ఉండి కూడా ఇవ్వలేక పోయారు. అనేక సంవత్సరాలుగా చట్టసభల్లో రిజర్వేషన్ కావాలని హైకోర్టు సుప్రీంకోర్టులో రిజర్వేషన్లు అమలు చేయాలని మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళలకు సబ్ కోట పెట్టాలని ఎన్నో ఉద్యమాలు ఎన్నో ధర్నాలు ఎన్నో రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న టైంలో ఏరోజు కూడా బీసీల గురించి పట్టించుకున్న సందర్భం లేదు. తెలంగాణలో ప్రభుత్వం స్థానిక సంస్థల్లో వారికి వ్యతిరేకంగా ఫలితాలు వస్తాయని, ఉద్దేశంతో ప్రస్తుత స్థానిక సంస్థల్లో మేము 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పేసి వారు, చేసేటువంటి అన్ని కూడా పైకి శుద్ధి ఉన్నట్టుగా కనిపిస్తూ లోపల బీసీలకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఏ ప్రభుత్వమైనా జనాభా ప్రకారం ఈ దేశంలో గాని ఈ తెలుగు రాష్ట్రాల్లో గాని ఖచ్చితంగా బీసీలు స్వాతంత్రం వచ్చి నాటి నుండి నేటి వరకు కూడా అన్యాయం జరుగుతూనే ఉంది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు. అన్నీ కూడా ఘోరంగా విఫలం చెందాయి ఆయన అన్నారు. కాబట్టి బీసీ సోదరులు ఆలోచించాలి బీసీలకు ఎక్కడ న్యాయం జరుగుతుందో బీసీలు ఏ విధంగా రాజ్యాధికారం వస్తది అనే దానిమీద ప్రతి ఒక్క బీసీలు కూడా, ఆలోచన చేసి బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# వివాహితలు ఆధార్ కార్డులో ఇంటిపేరు ఎలా మార్చుకోవాలి?

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

వివాహం తర్వాత భారతదేశంలోని మహిళలు సాధారణంగా తమ ఇంటిపేరును భర్త ఇంటిపేరుతో మార్చుకుంటారు. అయితే, ఆధార్ కార్డులో పాత ఇంటిపేరు అలాగే ఉంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. ఇదంతా ఇప్పుడు సులభమైన ప్రక్రియగా మారింది. ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి అవసరమైన పత్రాలను సమర్పిస్తే మీ పేరు సరిదిద్దుకోవచ్చు. దీనికి కొన్ని ఫీజులు కట్టాల్సి ఉంటుంది. ఆధార్ కార్డులో పేరును సరిగ్గా ఉంచడం ఎందుకు ముఖ్యమంటే, ప్రభుత్వ పథకాలు మరియు సేవలు సులభంగా పొందేందుకు ఇది బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఆలస్యం చేయకుండా మీ పేరు మార్చుకోండి. ఈ ప్రక్రియ వివరాలను క్రింది కథనంలో తెలుసుకోండి.

**వివరణ**

వివాహం తర్వాత ఇంటిపేరు మార్చుకునే వారికి ఈ ప్రక్రియ చాలా సులభతరం చేశారు. అయితే, ఈ ప్రక్రియను కనీసం ఒకసారి పూర్తి చేయడానికి ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లడం తప్పనిసరి. ఆన్‌లైన్‌లో ప్రస్తుతం ఈ సదుపాయం అందుబాటులో లేకపోవడం గమనించాలి.

**ప్రతిపాదించిన సూచనలు**

**1. ఆధార్ సేవా కేంద్ర సందర్శన:**

ముందుగా, మీకు నికటవున్న ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి, అక్కడ పొందే ఎన్‌రోల్‌మెంట్ అండ్ అప్‌డేట్ ఫారమ్ ను తీసుకోండి.

**2. ఫారమ్ పూరణ:**

ఫారమ్‌లోని "పేరు" విభాగంలో మీ కొత్త ఇంటిపేరును నమోదు చేయండి. (ఉదా: పెళ్లి తర్వాత భర్త ఇంటిపేరు).

3. అవసరం ఉన్న పత్రాలు సమర్పణ:లి

పేరు మార్పు కోసం ఈ క్రింది పత్రాలన నుంచి ఏదో ఒకటిని అందజేయవచ్చు. మ్యారేజ్ సర్టిఫికేట్: వివాహాన్ని అధికారికంగా ధృవీకరించే పత్రం. గెజిట్ నోటిఫికేషన్: గెజిట్‌లో మీ పేరు ప్రచురితమైతే అది కూడా చెల్లుబాటు అవుతుంది. కోర్ట్ ఆర్డర్ లేదా అఫిడవిట్: కోర్ట్ ద్వారా లేదా నోటరీ అనుమతితో కూడిన అఫిడవిట్ కూడా సమర్పించవచ్చు. గుర్తింపు పత్రాలు: పాస్‌పోర్ట్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ ఐడీ వంటి గుర్తింపు పత్రాలు.

**4. బయోమెట్రిక్ వెరిఫికేషన్ ,ఫీజు:**

పత్రాల పరిశీలన పూర్తయ్యాక, బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేయబడుతుంది. ఈ ప్రక్రియకు కేవలం రూ. 50 ఫీజు మాత్రమే.







5. రిక్వెస్ట్ నంబర్ (యు ఆర్ ఎన్):

మీ అప్లికేషన్ తమవైపు నుండి ఆమోదం పొందిన తర్వాత, మీకు ఒక అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్( యు ఆర్ ఎన్) ఇస్తారు. దీని ద్వారా ప్రక్రియ యొక్క స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు.

**6. తరువాతి అంశం:**

వివరాలు అప్డేట్ అయిన తర్వాత, మీ కొత్త ఆధార్ కార్డును యు ఐ డి ఏ ఐ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేయవచ్చు.

ఆధార్ కార్డులో పేరును మార్చుకోవడం ఎందుకు ముఖ్యమంటే?భారతదేశంలో ఆధార్ కార్డ్ ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిపోయింది. దాదాపు 90 శాతం మంది ఈ సేవను వినియోగిస్తున్నారు. స్కూల్ లేదా కాలేజీ అడ్మిషన్ నుండి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం వరకూ ఆధార్ తప్పనిసరిగా అవసరం. అందువల్ల, వివాహం తర్వాత మహిళలు తమ ఇంటిపేరు మార్చుకోవడం ద్వారా అన్ని పత్రాలలో ఒకే పేరు ఉండేలా చూసుకోవచ్చు. పేరు మార్చలేకపోతే, ముఖ్యంగా ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసే సమయంలో సమస్యలు రావచ్చు.

**సూచన:**

అందుకే, వీలైనంత త్వరగా ఆధార్ కార్డులో వివరాలను సరిచేసుకోండి. ముఖ్యమైన ఆంక్షలు మరియు సూచనలు:

ఆలస్యం చేయకుండా ఆధార్ వివరాలను సరిచేసుకోవడం మీకు భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

అప్డేట్ పత్రము పూర్తయ్యాక, అన్ని పత్రాలలో ఒకే పేరున్నట్లు మీ పరిశీలన కోసం గుర్తించుకోండి.

# ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ .



**ఉదయం న్యూస్ వనపర్తి..**


కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ...ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు, ఓటు చోరీ కి పాల్పడి దేశంలో బిజెపి గద్దెనెక్కిందని, మోడీ పాలనలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో ఉందని, బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందని అన్నారు. ఇప్పటికే లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా, భారత రాజ్యాంగం కల్పించిన హక్కు (ఓటు హక్కు ను) కాపాడుకునే ప్రయత్నం కు అందరూ సంతకం చేసి ఓట్ చోరీ వ్యతిరేక కార్యక్రమంలో భాగ్యస్వాములు కావాలని అన్నారు, అదేవిధంగా ప్రతి గ్రామం నుండి ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో 100 మందికి తగ్గకుండా సంతకాల సేకరణ చేపట్టాలని పిలుపునిచ్చి, సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను నిర్ణయిస్తారని, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఓటు హక్కును, ఓటు చోరీ చేయడం ద్వారా బిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాల రాసిందని, 2024 లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ గారిని క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ. బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ – బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి – బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ సూటిగా నిలదీశారు. తదనంతరం కూరగాయల మార్కెట్, సంత బజార్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు.

# ఆరో ప్లాంట్ ప్రారంభించిన బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీస్ రెడ్డి బద్వేల్ ఆర్టిఓ చంద్రమోహన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం లోని పి పి కుంట సమీపాన ఉన్న సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ లో బద్వేల్ నియోజకవర్గ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.రితీష్ కుమార్ రెడ్డి పరిశీలించడం జరిగినది తదుపరి సెంచరీ ప్యానల్స్ యొక్క అనుసంధానమైన ఆరో ప్లాంటు గోపవరం పరిధిలోని ప్రాజెక్టు కాలనీ 2.లో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ చంద్ర మోహన్ ,మండల ఎమ్మార్వో గారు మరియు సెంచరి ప్యానల్స్ జిఎం, సిబ్బంది. గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి . రామానాయుడు . నాయకులు, కార్యకర్తలు. మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా మాది రెడ్డి వారి కళ్యాణ వేడుకలు:



**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు ఉల్లి వెంకటసుబ్బయ్య, జక్రియ బ్రదర్. శిరివెళ్ళ :–నంద్యాల జిల్లా రైతు నగరం సమీపంలో ఉన్న యాతం జయ చంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన ఆర్డబ్ల్యూఎస్ శ్రీ లింగేశ్వర రెడ్డి, ప్రియాంకల వివాహం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వధూవరులను రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు కొత్తపేట జ క్రియ బ్రదర్, టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య, రివెళ్ళ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, ది మురళి తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారిని పెళ్లి నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలతో టపాసులు పేలుస్తూ పూలు చల్లుతూ ఆహ్వానించారు. అనంతరం పలు రకాలైన వంటకాలను స్వీట్లను, భోజనం కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు...

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.....నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం....ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయ దుకాణ దారులు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని ఆత్మకూరు SDPO శ్రీ.రామాంజీ నాయక్ గారు హెచ్చరించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు ఆత్మకూరు SDPO గారు ఆదేశించారు. దీపావళి పండుగ నేపథ్యంలో ఆత్మకూరు SDPO గారి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. ఆత్మకూరు సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.??చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని ఆత్మకూరు సబ్ డివిజన్ SDPO శ్రీ.రామాంజీ నాయక్ గారు ఒక ప్రకటనలో తెలియజేసారు

# ఆరో ప్లాంట్ ప్రారంభించిన బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీస్ రెడ్డి బద్వేల్ ఆర్టిఓ చంద్రమోహన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం లోని పి పి కుంట సమీపాన ఉన్న సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ లో బద్వేల్ నియోజకవర్గ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.రితీష్ కుమార్ రెడ్డి పరిశీలించడం జరిగినది తదుపరి సెంచరీ ప్యానల్స్ యొక్క అనుసంధానమైన ఆరో ప్లాంటు గోపవరం పరిధిలోని ప్రాజెక్టు కాలనీ 2.లో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ చంద్ర మోహన్ ,మండల ఎమ్మార్వో గారు మరియు సెంచరి ప్యానల్స్ జిఎం, సిబ్బంది. గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి . రామానాయుడు . నాయకులు, కార్యకర్తలు. మహిళలు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రైతుల పక్షపాతి మోదీ

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ధన్ ధాన్య క్రుషి యోజన అమలు కరీంనగర్ డెయిరీకి కేంద్రం నుండి అన్ని విధాలా సహకారం అందిస్తా.
కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు యత్నిస్తున్నారు లక్షమంది పాడి రైతులతో నడుస్తున్న సంస్థ ఇది. డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని కోరుతున్నా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.
రూ.90.70 కోట్ల నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన బండి సంజయ్.
ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని తెలిపారు. దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభ పరిణామమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42 వేల కోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. దీంతోపాటు ప్రధానమంత్రి ధన ధాన్య క్రుషి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్ వద్ద వీక్షించారు.అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్థిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే:
ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో రూ.42 వేల కోట్ల విలువైన అనేక పథకాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ప్రధానమంత్రి ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని కూడా ఈరోజు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీంను అమలు చేయడం ఆనందంగా ఉంది. అదే విధంగా తెలంగాణలో 4 జిల్లాల్లో గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూలు, జనగాం, శనివారం నుండి అమలు.. 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు.
రాజేశ్వరరావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. కానీ కరీంనగర్ డెయిరీ రాజేశ్వర్ రావు అంటే అందరికీ సుపరిచితులే. కరీంనగర్ డెయిరీని కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడంవల్లే ఆయనకు ఆ పేరు వచ్చింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కరీంనగర్ డెయిరీ, 27 ఏళ్ల చరిత్ర ఉంది. పాల వ్యాపారంలోకి వచ్చి కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 2012లో, ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రతిరోజు 2 లక్షల లీటర్ల పాలను సేకరించడంతోపాటు 40 లక్షల లీటర్ల పెరుగును విక్రయించడం మామూలు విషయం కాదు. 600 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడంతోపాటు లక్ష మంది పాడి రైతులనుండి పాలను కొనుగోలు చేసి వారి జీవితాలకు భరోసా ఇస్తున్న సంస్థ యాజమాన్యానికి నా హ్రుదయ పూర్వక అభినందనలు.కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు ప్రభుత్వం లోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు నా ద్రుష్టికి వచ్చింది. నేను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతాను. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని, మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందించేలా చూడాలని కోరుతున్నా.

## ఒకరి మరణానికి “మనం కారణం “కారాదు!

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**





రోడ్లపై ధాన్యం, మక్కలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ శివారులో రైతులు రోడ్లపై ధాన్యం, మక్కలు పోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆనే సమాచారం తెలుసుకున్న ఏసిపి సుమన్ కుమార్. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, చిన్నకోడూరు ఎస్ఐ సైఫ్ అలీలతో కలిసి గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడారు.ఏసిపి సుమన్ కుమార్ సూచనలు:రోడ్లపై ధాన్యం, మక్కలు పోయవద్దు: రాత్రి వేళల్లో వాహనదారులు స్పష్టంగా చూడలేక ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే మూడు నుంచి నాలుగు సంఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ప్రమాదం జరిగితే బాధ్యత రైతుదే: రోడ్డు మీద ధాన్యం పోసి ప్రమాదం జరిగితే, సంబంధిత రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజల ప్రాణం ముఖ్యం:ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాన్ని బలి తీసుకోకూడదు. ఒకరి మరణానికి మనం కారణం కారాదు అని స్పష్టం చేశారు.వేరే ప్రత్యామ్నాయాలు చూడండి: రైతులు సాధ్యమైనంతవరకు రోడ్లకు అడ్డంగా కాకుండా పక్కన ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం, మక్కలు ఆరబెట్టాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి: ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా జిల్ల శ్రీరాములు సతీమణి శ్రీదేవి నియామకం.

**నంద్యాల ప్రజలు ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ ఆశీస్సులతో నంద్యాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీరాములు సతీమణి శ్రీమతి జిల్లెల్ల శ్రీదేవి కి శ్రీశైలం దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమితులైనట్టు ప్రభుత్వం తరపున ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అంకితమై సేవలాందించిన నాయకుడి కుటుంబాన్ని గుర్తించి NMd ఫరూక్ గారు శ్రీదేవి గారికి శ్రీశైలం బోర్డు మెంబర్ గా ఎన్నుకోని గౌరవించినందుకు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి ధన్యవాదములు తెలియజేస్తున్నాం అని తెలిపారు

## ఉద్యోగుల హృదయాల్లో చిరస్మరణీయుడు మస్తాన్ ఖాన్

**నంద్యాల జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరుపున సంతాప సభలో భావోద్వేగం**

**నంద్యాల ప్రతినిధి ఉదయ న్యూస్**




నంద్యాల స్థానిక తెలుగు గంగ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ, సహచర ఉద్యోగులకు ప్రేరణగా నిలిచిన మస్తాన్ ఖాన్ గత జూలై 5న హఠాన్మరణం చెందారు. ఆయన ఆకస్మిక మరణం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల్లో విషాద ఛాయలు కమ్మేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో నగరంలోని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో మస్తాన్ ఖాన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, విజయలక్ష్మి, సిటీ ఉపాధ్యక్షులు ఎసురత్నం, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, సభ్యులు కోటేశ్వరరావు, కృష్ణ, బాలయోగయ్య, రమణ, సుధాకర్, ప్రీతి, పద్మావతి, ఇంతియాజ్, కలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, “మస్తాన్ ఖాన్ సాదాసీదా జీవితం గడిపినా, సేవలో మాత్రం అసామాన్యుడు. ఆయన అకాల మరణం ఉద్యోగుల సమాజానికి, సహచరులకు, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ప్రతి ఆర్డర్ ఫైల్, ప్రతి సూచన పత్రంలో సహచర ఉద్యోగుల ప్రయోజనాన్ని ముందుంచేవారు. మస్తాన్ ఖాన్ చిరునవ్వు, సహకార స్వభావం ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి” అన్నారు.జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప మాట్లాడుతూ, “మస్తాన్ ఖాన్ తమ విధుల్లో విశేష నిబద్ధత చూపారు. సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్నా, ఉద్యోగుల హక్కుల విషయంలో ముందుండి నడిచారు. ఆయన చూపిన దారిలోనే ఆయన కుటుంబ సభ్యులు కూడా ధైర్యంగా ముందుకు సాగాలని, సంఘం ఎల్లప్పుడూ వారి అండగా ఉంటుందని” తెలిపారు. “జననం జరిగిన ప్రతి మనిషికి మరణం సహజం, కానీ మన జీవితం ఇతరులకు స్ఫూర్తిగా నిలిస్తే అది నిజమైన విజయమని మస్తాన్ ఖాన్ నిరూపించారు” అని ఆయన పేర్కొన్నారు. సభలో పలువురు ఉద్యోగులు మస్తాన్ ఖాన్‌తో గడిపిన అనుభవాలను పంచుకున్నారు. ఆయన నిజాయితి, వినయం, సహోద్యోగుల పట్ల చూపిన మమకారం అన్నీ గుర్తుచేసుకున్నప్పుడల్లా కళ్లలో నీళ్లు ఆగలేదు. ఉద్యోగులు అందరూ ‘మస్తాన్ ఖాన్ స్ఫూర్తిగా’ అనే నినాదంతో భవిష్యత్ కార్యక్రమాల్లో ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మస్తాన్ ఖాన్ కుటుంబ సభ్యులకు ఉద్యోగుల సంఘం తరఫున ధైర్యం నింపుతూ సానుభూతి తెలియజేశారు. సంఘం స్థాయిలో వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప సూచించారు. సభ ముగింపు సందర్భంలో మౌనవ్రతం పాటించి, మస్తాన్ ఖాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మస్తాన్ ఖాన్ సేవలు ఉద్యోగుల బాటలో ఎల్లప్పుడూ వెలుగునిచ్చే మార్గచుక్కలుగా నిలుస్తాయని సభలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## 28న జరిగే సమావేశానికి అందరూ హాజరుకండి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం నూతన మఠాధిపతి నియామకం కొరకు ఈనెల 28 న ఉదయం 11 గంటలకు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ప్రాంగణంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియమించిన అధికారి నేతృత్వంలో అదే సంప్రదాయానికి చెందిన మఠాధిపతులు మరియు పై మఠం శిష్యులతో సమావేశం నిర్వహించి వారి వారి సలహాలు తీసుకొనుటకు నిర్ణయించడం అయినది. కావున సంబంధిత మఠాధిపతులు, పై మఠం శిష్యులు, ఆశావహులు హాజరై వారి సలహాలు , సూచనలు ఆధారాలతో సహా లిఖితంగా , మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయగలరని కోరడమైనది... అనుకోని పరిస్థితుల్లో రాలేకపోయిన వారు కూడా తమ అభిప్రాయాలను రాసి పోస్ట్ ద్వారా క్రింది అడ్రస్ కు ఈనెల 28 లోపు పంపగలరని కోరుచున్నాము. 26.09.2025 నాటి రాష్ట్రవ్యాప్త ఈనాడు దినపత్రిక నందు ఈమేరకు ప్రకటన జారీ చేయడమైనదని కూడా ఇందుమూలముగా మరొకమారు తెలియజేయడమైనది. యస్. యస్ చంద్రశేఖర్ ఆజాద్, ఆర్థరైజ్ అధికారి మరియు ప్రాంతీయ సంయుక్త కమిషనర్ , దేవాదాయ శాఖ, మల్టీ జోన్-2, తిరుపతి.

## అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు...

**నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.....**

**నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం....**

**నంద్యాల సబ్ డివిజన్ ఎం.జావళి ఐపీఎస్**

**నంద్యాల ఉదయ న్యూస్**



సబ్ డివిజన్ నందు రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అధికారులకు నంద్యాల ఏఎస్పీ ఆదేశించారు.
దీపావళి పండుగ నేపథ్యంలో నంద్యాల ఏ ఎస్ పి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. నంద్యాల సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి.బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.
చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.
పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పిఎం.జావళి ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## 28న జరిగే సమావేశానికి అందరూ హాజరుకండి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం నూతన మఠాధిపతి నియామకం కొరకు ఈనెల 28 న ఉదయం 11 గంటలకు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ప్రాంగణంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియమించిన అధికారి నేతృత్వంలో అదే సంప్రదాయానికి చెందిన మఠాధిపతులు మరియు పై మఠం శిష్యులతో సమావేశం నిర్వహించి వారి వారి సలహాలు తీసుకొనుటకు నిర్ణయించడం అయినది. కావున సంబంధిత మఠాధిపతులు, పై మఠం శిష్యులు, ఆశావహులు హాజరై వారి సలహాలు , సూచనలు ఆధారాలతో సహా లిఖితంగా , మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయగలరని కోరడమైనది... అనుకోని పరిస్థితుల్లో రాలేకపోయిన వారు కూడా తమ అభిప్రాయాలను రాసి పోస్ట్ ద్వారా క్రింది అడ్రస్ కు ఈనెల 28 లోపు పంపగలరని కోరుచున్నాము. 26.09.2025 నాటి రాష్ట్రవ్యాప్త ఈనాడు దినపత్రిక నందు ఈమేరకు ప్రకటన జారీ చేయడమైనదని కూడా ఇందుమూలముగా మరొకమారు తెలియజేయడమైనది. యస్. యస్ చంద్రశేఖర్ ఆజాద్, ఆర్థరైజ్ అధికారి మరియు ప్రాంతీయ సంయుక్త కమిషనర్ , దేవాదాయ శాఖ, మల్టీ జోన్-2, తిరుపతి.

## నంద్యాలలో కిస్న డైమండ్,బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎన్.ఎం.డి.ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాలకు చెందిన అన్సర్ జ్యువెలర్స్ యజమానులు అన్సర్,అమీర్ అధ్వర్యంలో మూడు రోజులు వజ్రాలు,బంగారు ఆభరణాలు అందుబాటులో ఉంటాయి.సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలతో మీ ముందుకు వచ్చింది కిస్నా డైమండ్ ఎగ్జిబిషన్. అన్సర్ జ్యువెలర్స్ అధినేత అన్సర్ అమీర్ తెలిపారు

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం


# వైయస్సార్ కడప జిల్లాలో..



'మూల' సాహిత్య కృషి....మరువలేనిది ....!లయన్ పి.ఖాసీంఖాన్.

కడప( బ్రహ్మంగారి మఠం) ఉదయం ప్రతినిధి

వైయస్సార్ కడప జిల్లా లో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి సాహిత్య, కళా రంగాలకు చేస్తున్న కృషి మరువలేనిదని చాంద్. బి.మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రసిద్ధ ఆడిటర్ లయన్ పి.ఖాసీం ఖాన్ కొనియాడారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రారంభించి నిరంతరం సాహిత్య కార్యక్రమాలు చేస్తున్న మల్లికార్జున రెడ్డిని శుక్రవారం ఉదయం ఖాసింఖాన్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిగా, రచయితగా, పరిశోధకునిగా, సంపాదకునిగా, నటునిగా,నాటక కర్తగా,నాటక ప్రయోక్తగా బహుముఖ ప్రజ్ఞ కలిగిన మల్లికార్జునరెడ్డి మల్లికార్జునరామాయణం, వీరబ్రహ్మేంద్రస్వామి తాత్విక దర్శనికత, వ్యాస వైజయంతి, మల్లికార్జున శతకం, గోష్టి (వ్యాస సంపుటి), హాస్యవైభవం, కరోనా శతకం, రాయలసీమ నాటక వికాసం, యమసభ (నాటికల సంపుటి), శ్రీ శివ భక్తేంద్ర స్వామి,రామాయణ,భారత భాగవతాల్లో కొన్ని పాత్రలు మొదలైన అనేక గ్రంథాలురచించారన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో లలిత కళల విభాగం ఆచార్యులుగా నాటక రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. సంచాలకులుగా సిపి బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని, ఇప్పటికీ దాదాపు 30 గ్రంథాలకు సంపాదకునిగా వ్యవహరించారని చెప్పారు.అనేక సదస్సులు,కార్యశాలలు నిర్వహించడమే కాక ఎన్నోజాతీయ,అంతర్జాతీయ సదస్సులో పాల్గొని విలువైన పత్ర సమర్పణలు చేశారని వివరించారునటునిగాహరిశ్చంద్రుడు, భీముడు,దుర్యోధనుడు, అర్జునుడు,శ్రీకృష్ణదేవరాయలు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, భవాని శంకరుడు మొదలైన పాత్రలు పోషించి ప్రేక్షకుల మెప్పు పొందారని తెలిపారు. జిల్లాలో నిత్య కళ్యాణం ,పచ్చ తోరణం అన్నట్లు అనునిత్యం సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తుంటారని, ఆయన సాహిత్య నాటక రంగాలకు చేసిన కృషికి రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మకమైన కందుకూరి పురస్కారం, నంది పురస్కారం లభించాయన్నారు.ఈ కార్యక్రమంలో ఖాసింఖాన్ ప్రముఖ కవి, రచయిత, రంగస్థల నటులు, గాయకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారిని సత్కరించారు. విజయా హెూటల్స్ అధినేత మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో చనిపోయిన బేబి వల్లపు రెడ్డి చేతనకు రెడ్యం సంతాపం.

వాలిబాల్ ప్లేయర్.. ఎంతో భవిష్యత్తు ఉన్న చేతన మృతి అత్యంత బాధాకరం.

తీవ్ర ఆవేదన వ్యక్తపరిచిన రెడ్యం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఖాజీపేట మండలం, తిరుమల దిన్నె పంచాయతీ, గుత్తి కొట్టాలు గ్రామానికి చెందిన వల్లపురెడ్డి నాగేశ్వర రెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఆయన సతీమణి తో కలిసి పనిచేస్తూ జర్మనీలో వారి కుటుంబం అక్కడే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. రెండు వారాల క్రితం నాగేశ్వర రెడ్డి కుమార్తె 9వ తరగతి చదువుతున్న బేబి చేతన (15 సంవత్సరాలు) జర్మనీలో రోడ్డు క్రాస్ చేస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడే ఆసుపత్రిలో చేరి మరణించారు. పది రోజుల అనంతరం బేబీ చేతన మృతదేహాన్ని వారి స్వగ్రామం గుత్తి కొట్టాలు లోని వారి స్వగృహానికి తేవడం జరిగింది.వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శనివారం ఉదయం గుత్తి కొట్టాలు లోని వారి స్వగృహంలో బేబి చేతన మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, సంతాపం వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న బేబీ చేతన జర్మనీలో వాలీబాల్ ప్లేయర్ గా రాణించారని, చదువులో చురుగ్గా ఉండే వారిని అలాంటి చేతన రోడ్డు ప్రమాదంలో మరణించడాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆయన ఆవేదన చెందారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యాన్ని, స్థైర్యాన్ని మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నేతలు సానేపల్లె బయపు రెడ్డి, సానే పల్లె సుబ్బారెడ్డి, తప్పెట చంద్ర, సోమల సుబ్బారెడ్డి, సోమల బసిరెడ్డి, సోమల చిన్న బసిరెడ్డి, తుమ్మలూరు సుబ్బారెడ్డి, కోనా సుబ్బారెడ్డి, రెడ్యం సుబ్బారెడ్డి తో పాటు వారి బంధువులు పాల్గొన్నారు.

# ఏపీకి ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమైన మోడీజీ.. గో బ్యాక్...



ఉదయం న్యూస్: దేవనకొండ అక్టోబర్ 11

ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రధాని మోడీ కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తెలిపారు. శనివారం దేవనకొండ మండల కేంద్రం నందు వామపక్ష పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈనెల 16వ తేదీన కర్నూలుకి ప్రధాని నరేంద్ర మోడీ రాకను వామపక్ష పార్టీలుగా త్రీవంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని విధాలుగా రాష్ట్రం వెనుకబడిందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆనాడు పార్లమెంటులో మాట్లాడి, తిరుపతి సాక్షిగా హామీ ఇచ్చి నేడు వారిచ్చిన హామీని మర్చిపోయి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వడం సాధ్యం కాదనడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో కూడా బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని చెప్పి హామీ అమలు చేయడంలో కూడా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది ప్రాణ త్యాగాలతో సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన బీజేపీ ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. విద్యలో పెను మార్పులు తీసుకురావాలని ఉద్దేశ్యంతో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొని వచ్చిందని, దానివలన విద్య అభివృద్ధి కన్నా విద్య నాశనం అయ్యే విధంగా ఉందన్నారు. కావున నూతన జాతీయ విద్యా విధానం ను రద్దు చేయాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపేస్తానని, చెప్పిన మాట తప్పి నిరుద్యోగులను రోడ్డుమీద పడేశారని వారు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ద్రోహి నరేంద్ర మోడీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోరుకునే వారు అయితే ఈ నెల 16న కర్నూలు జిల్లాకి రాకముందే హామీలను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ప్రధాని పర్యటనను రద్దు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విజయవంతం.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



బ్రహ్మంగారిమఠంలో అక్టోబర్ 9,10వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పిడి పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14,17 బాల బాలికల కబడ్డీ సహా పలు క్రీడలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మండల కోఆర్డినేటర్ పి పుష్పలత ఫిజికల్ డైరెక్టర్ సమన్వయంతో క్రీడలు విజయవంతంగా నిర్వహించారు.9వ తేదీ జరిగిన కబడ్డీ పోటీలలో బాలికల విభాగం లో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఘనంగా విజయాన్ని సాధించారు.బాలుర విభాగంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మల్లేపల్లి విద్యార్థులు విజేతలుగా నిలిచారు.మొత్తం కార్యక్రమంలో మండలములోని ఏడు జిల్లా పరిషత్ పాఠశాలలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి.కస్తూరిబా గాంధీ విద్యాలయాలు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ లోని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు.బాలికల విభాగంలో జిల్లా పరిషత్ గోవింద మాంబ బాలికోన్నత పాఠశాల కందిమల్లాయపల్లె విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్గా రాణించగా బాలుర విభాగంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మల్లెపల్లె విద్యార్థులు విజేతలుగా నిలిచారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఛాంపియన్ కు ముఖ్య అతిథులుగా ఎంఈఓ పుల్లయ్య బాలికల హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ స్వామి రెడ్డి జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ఇన్చార్జి లక్ష్మీనరసింహారెడ్డి హాజరైనారు.ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అని చెప్పారు.ప్రధానోపాధ్యాయుల లక్షణ స్వామి రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని చదువుకొని విద్యార్థులకు క్రీడల్లో విజేతగా నిలిచిన వారికి సర్టిఫికెట్లు పొందిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని తెలియజేశారు.మా పాఠశాలలోని చిత్రాల జెస్సి పదవ తరగతి విద్యార్థిని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన జంప్ రోప్ పోటీలలో నేషనల్ మరి ఇంటర్నేషనల్ లో విజేతగా నిలిచి జపాన్ లో జరిగిన జంప్ రోప్ పోటీల్లో పాల్గొనడం జరిగింది.జపాన్ కు జూలై మాసంలో జరిగిన జంప్రోప్ పోటీల్లో వెళ్లి చిత్రాల జెస్సి పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఆ ప్రశంసా పత్రం వలన చిత్రాల జెసికి భవిష్యత్తులో ఈ ప్రశంసా పత్రం ఉన్నత స్థాయికి ఎదిగేందుకు,ప్రభుత్వపరంగా క్రీడలు పూ ప్రభుత్వపరంగా క్రీడలు విభాగంలో ప్రభుత్వ ఉద్యోగం పొందేందుకు అదనంగా ఈ ప్రశంసా పత్రము ఎంతో దోహదం చేస్తుంది అని ప్రధాన ఉపాధ్యాయులు వారిని ఉద్దేశించి చెప్పడం జరిగింది.పిడి పుష్పలత మా పాఠశాలలోని విద్యార్థులను క్రీడల్లో పాల్గొనే విధంగా చాలా కృషి చేస్తుందని కొనియాడారు.హైస్కూల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా క్రీడల్లో విధిగా పాల్గొని తమ యొక్క ఆరోగ్యాలను కాపాడుకుంటూ పాఠశాలల కు మంచి పేరు తేవాలని చెప్పడం జరిగి ంది.ఈ టోర్నమెంటుకు ఈ టోర్నమెంట్కు ప్రధానోపాధ్యాయుల లక్షణ స్వామి రెడ్డి ప్రతిభను ప్రోత్సహిస్తూ సొంత ఖర్చులతో బహుమతులను ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విజయవంతం చేశారు.

# ఏపీలో భారీ పోలీస్ రిక్రూట్మెంట్కు సన్నాహాలు..

## 11,639 పోస్టుల భర్తీకి డీజీపీ ప్రతిపాదన

## ప్రభుత్వానికి లేఖ రాసిన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా సవాళ్ల ప్రస్తావనదృష్ట్యా సివిల్ విభాగంలో 315 ఎస్సై, 3,580 కానిస్టేబుల్ ఖాళీలుఉన్నాయని ప్రభుత్వం ఆమోదిస్తే త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇటీవలే 6,100 కానిస్టేబుల్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన విషయం తెలిసిందే.ఏపీలో నిరుద్యోగులకు త్వరలోనే శుభవార్త అందే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 11,639 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్ర రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గత నెల 29న రాష్ట్ర హెూంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్కు ఆయన ఒక లేఖ రాశారు. ప్రభుత్వ అనుమతి లభించిన వెంటనే భారీస్థాయిలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని డీజీపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు పెరిగిపోవడం, సోషల్ మీడియా ద్వారా కొందరు అశాంతి సృష్టించేందుకు ప్రయత్ని స్తుండటం పోలీసులకు సవాలుగా మారుతోందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖలో సిబ్బంది కొరతను అధిగమించాల్సిన అవసరం ఉందని, వెంటనే నియామకాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పోలీసు శాఖలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వు (ఏఆర్), ఏపీఎస్పీ, కమ్యూనికేషన్స్ వంటి వివిధ విభాగాల్లో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మొత్తం 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు డీజీపీ తన నివేదికలో తెలిపారు. వీటిలో సివిల్ విభాగంలో 315 ఎస్సై పోస్టులు, 3,580 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. అలాగే 96 ఆర్ఎస్ఐ, 2,520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పోస్టులు కూడా భర్తీ కావాల్సి ఉంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2022 నవంబరులో 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినా, నియామకాలు పూర్తికాలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవలే ఆ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేసింది. ఇప్పుడు డీజీపీ ప్రతిపాదించిన 11
వేలకు పైగా పోస్టులకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అది నిరుద్యోగ యువతకు, పోలీసు శాఖ పటిష్ఠతకు ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యులకు విజ్ఞప్తి


బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం మఠాధిపతి నియామకం అంశం చివరి ఘట్టంలో భాగంగా ఈనెల 28వ తేదీన దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేక అధికారి శ్రీ చంద్రశేఖర్ ఆజాద్ గారి నేతృత్వంలో మఠాధిపతులు %ఽ% శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి శిష్యులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయం సేకరించి ధార్మిక పరిషత్ కి నివేదిక ఇచ్చిన తదుపరి మఠాధిపతి నియామకం అవ్వనుంది అనే విషయం మీ అందరికీ తెలిసిందే ననీ మఠం దివంగత మేనేజర్ పెద్ద కుమారుడు టిపిఎన్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటన సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యులకి గత నాలుగేళ్లుగా నిరంతరం ఆ అంశంపై శ్రమించిన నేను చేస్తున్న ప్రత్యేక విజ్ఞప్తి- ఏంటంటేతమకు వీలునామా %ఽ% నామినేషన్ రాశారు అని మారుతమ్మ గారు తమకు కూడా వీలునామా రాశారని వీరభద్ర స్వామి గారు నాలుగేళ్లుగా కోర్టులో కాలయాపన చేసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠంలో మఠాధిపతి నియామకం కాకుండా అడ్డుకున్నారు అనే విషయం మీ అందరికీ తెలిసిందే. అయితే ఆ వీలునామా నామినేషన్ రెండూ చెల్లుబాటు కా(లే)దు అని హైకోర్టు తీర్పుల ప్రకారం అర్థమవుతుంది. ఆ ప్రకారం ఆ వీలునామా నామినేషన్ లో రాసిన అంశాలు అబద్ధం/ వ్యర్ధం. ఆ రెండు నిజం అని భావిస్తే సివిల్ కోర్టుకు వెళ్లే సూచన చేసి ఉన్నా కూడా వాళ్ళు సివిల్ కోర్టు ఆశ్రయించలేదు అంటే కచ్చితంగా ఆ రెండూ నకిలీ అని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తమ హయాంలో ఎన్నో ప్రచురణలు చేసి, స్వామివారి ప్రచారం విస్తృతంగా చేసి, మఠాన్ని ఎంతో అభివృద్ధి చేసి, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేసి %ఽ% మఠం స్వయం ప్రతిపత్తి కోసం కోర్టుల్లో పోరాడిన దివంగత మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టంపై పూర్తి అవగాహన ఉండి ఉంటుంది. చట్టం ప్రకారం తన వారసుడి విషయం లో సరైన నిర్ణయం తీసుకోలేదు అనే మాట %ఽ% వారిని తప్పు పడుతూ చేసే వ్యాఖ్యలు ఏమాత్రం సమంజసం కాదు.మారుతమ్మ గారు కానీ వారి తరపున పాలెపు శ్రీనివాసులు గారు కానీ ప్రచారం చేసినట్లు వెంకటాద్రి స్వామి గారిపై దివంగత మఠాధిపతి గారికి నిజంగా ద్వేషం ఉండి ప్రేమ లేకుండా ఉండి ఉంటే వారికి తమ ఇతర కుమారులలో ఒకరికి వీలునామ రాసి లేదా నామినేషన్ చేసి ధార్మిక పరిషత్ కి పంపి ఆమోదించుకునే వారు. కానీ ఆ పని చేయలేదు అంటే అర్థం.. రాజయోగ గృహస్థ ధర్మం అనే సంప్రదాయం ప్రకారము మరియు ప్రథమ కుమారుడు మఠాధిపతి అయ్యే ఆచారం ప్రకారం 1969 లో తాను మఠాధిపతిగా కొనసాగి తన కుమారుడికి మాత్రం అలా భిన్నంగా వ్యవహరించడం కరెక్టు కాదని స్వామివారి గొప్ప విచక్షణ నిర్ణయం అందరూ ఆహ్వానించదగిన అవసరం ఉంది. తిరుమలలో అన్యమత డిక్లేరేషన్ , శబరిమలై లో రజస్వల వయసు మహిళలకు ప్రవేశం నిషిద్ధం వంటి అంశాల్లో హిందూ సాంప్రదాయ ఆచార వ్యవహారాల విషయాలు గౌరవించిన మనం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం విషయం లో సంప్రదాయ ఆచార వ్యవహారాలు పక్కన పెట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అని కొందరు తమ మనుగడ కోసం ప్రయత్నం ఏమాత్రం సమంజసం కాదు. అందుకు విరుద్ధంగా ప్రయత్నాలు చేసే ఏ ఒక్క వ్యక్తి అయినా ఆధ్యాత్మికవేత్త అయినా స్వామి వారి మఠం స్థాపన %ఽ% వ్యవస్థాపక నిర్ణయానికి విరుద్ధంగా అడుగులు వేసినట్లే భావించాల్సి ఉంటుంది. శ్రీ వెంకటాద్రి స్వామి వారు గత నాలుగేళ్లుగా కులాలకు అతీతంగా ఎవరు పిలిచినా అక్కడికి వెళ్లి అక్కడ కాలజ్ఞానం తో పాటు స్వామివారి మఠం స్థాపన ఉద్దేశాన్ని తెలియజేస్తూ ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం కన్నా మించిన యోగ్యత మరొకటి లేదు. దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టంలో కూడా సెక్షన్ 53 (1) ప్రకారం ప్రథమంగా మఠం సంప్రదాయ ఆచార వ్యవహారాలు పరిగణలోకి తీసుకోవాలని, 53(2) ప్రకారం అందుకు సంబంధించిన అర్హతలు
వారికి ఉండాలి అని పొందుపరచింది. ఇందుకు అనుగుణంగా ప్రథమ కుమారుడు మఠాధిపతి అయ్యే ఆచార వ్యవహారాల ప్రకారం రాజయోగ గృహస్థ ధర్మం అనే సంప్రదాయం ప్రకారము ఆ అర్హతలు కలిగి ఉన్న ఏకైక వ్యక్తి శ్రీ వెంకటాద్రి స్వామి గారికి అనుగుణంగా శ్రీ స్వామి వారి శిష్యులు
ఈ నెల 28 వ తేదీ మఠం విచ్చేసి తమ అభిప్రాయాలను తెలియచేయాలి అని విజ్ఞప్తి చేసుకుంటున్నాను. ?? %బ్రాచీ

## మైదుకూరులో అంతర్ జిల్లా ట్రాన్స్ఫార్మర్ కాపర్ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



రైతుల పొలాల్లో ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైర్ ను దొంగతనం చేస్తున్న 6 మంది దొంగల గ్యాంగ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నాలుగు మండలాలు చెందిన ఎస్సైలతోపాటు అర్బన్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర కాపర్ దొంగలను అదుపులోకి తీసుకొనివారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలు ,బొలెరో వాహనం ,2 లక్షల రూపాయల విలువచేసే 150 కిలోల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నారు..ముద్దాయిలు నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తిం చారు వీరిపై నెల్లూరు ,కడప జిల్లాలో 19 కేసులు నమోదు అయినట్లు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు..దొంగలు నలభై ట్రాన్స్ఫర్మర్ లను పగుల కొట్టి దొంగిలించినట్లు మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు.దొంగలను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి, ఎస్ ఐ లు చిరంజీవి బ్రహ్మంగారి మఠం ఎస్ ఐ శివప్రసాద్ సుబ్బారావు ఇతర పోలీసు సిబ్బంది ని డి.ఎస్.పి అభినందించారు.

## భైరవకోన క్షేత్రంలో ప్లాస్టిక్ నిషేధం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వము ప్రముఖ పుణ్యక్షేత్రాల అయినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానము, శ్రీశైలం దేవస్థానము లలో పూర్తిగా పర్యావరణ పరిరక్షణ కోసం
ప్లాస్టిక్ నిషేధించబడినది. అదేవిధంగా భైరవకోనలో (మైదుకూరు మండలం వనిపెంట ఏరియాలో ఉన్న క్షేత్రం ) కూడా ప్లాస్టిక్ నిషేధిస్తూ భైరవకోన అభివృద్ధి కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపినది, దీనిని భక్తులు పరిగణలోకి తీసుకొని ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు భైరవకోనకి తీసుకుపోకూడదని అభివృద్ధి కమిటీ తెలియజేసింది, ఒకవేళ ప్లాస్టిక్ ను భైరవకోనకి తీసుకువెళ్లాలని ప్రయత్నించిన ఫారెస్ట్ చెక్పోస్టుల వద్ద తనిఖీ నిర్వహించి మీరు తెచ్చుకున్న ప్లాస్టిక్ బాటిల్స్ మరియు ప్లాస్టిక్ సంబంధించినటువంటి పదార్థాలను చెక్పోస్ట్ వద్ద తనిఖీ చేసి అధికారులు స్వాధీనం చేసుకుంటారు కాబట్టి భైరవకోనకు వెళ్లే భక్తులందరూ ప్లాస్టిక్ పదార్థాలను ప్లాస్టిక్ బాటిల్స్ ను వగేరా పదార్థాలను భైరవకోనకి తీసుకుపోకుండా ప్లాస్టిక్ బదులు వేరే ఇతర ఉపకరణాలు తీసుకుపోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేస్తుంది.



ఉదయం న్యూస్ చాగలమర్రి చాగలమర్రి మండలం చిన్న భోదనం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు Y.V రమణారెడ్డి కుమార్తె చాగలమర్రి మండల టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ %.ఎ% శజ్ఞ రెడ్డి నిశ్చితార్థానికి ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్ప వెంచర్ లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....

## ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడి) సంస్థ ప్రకటన

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్–2025కు ఎంపికైన నారా భువనేశ్వరి కి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసిన ప్రభుత్వ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్ కురువ.రమేష్ప్రజాసేవ, సామాజిక ప్రభావం చూపడంపై ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటించిన ఐఓడీపాములపాడు:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి డిస్ట్రింగ్విస్ట్ ఫెలోషిప్ అవార్డు–2025 కు ఎంపికైనందుకు పాములపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్- కురువ.రమేష్ శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు %ఢ% ప్రభుత్వ టెలికాం అడ్వైజరి కమిటీ మెంబర్- కురువ.రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు రావడం చాలా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు హర్షించదగిన, గర్వించదగిన విషయం అన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐ ఓ డి) ఆమెను విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు–2025కు ఎంపిక చేయడం జరిగింది. నారా భువనేశ్వరి ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమెకు అందించనున్నారన్నారు. బ్రిటన్ దేశం, లండన్ లోని, గ్లోబల్ కన్వెన్షన్ లో నవంబరు–4వ తేదీన జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి నారా భువనేశ్వరి ఈ అవార్డును అందుకుంటారని తెలియజేశారు. సామాజిక సాధికారితకు పాటుపడుతున్న గొప్ప వ్యక్తిగా అమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించిందన్నారు. గతంలో ఈ అవార్డు దక్కించుకున్న వారిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో చైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనీషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిల కు ఇప్పుడు శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం, మతసామరస్యానికి ప్రతీకగా, ఎన్ని ఆటంకాలు వచ్చినా కూడా ధైర్యంగా పోరాడిన వీరనారి నారా భువనేశ్వరి కి రావడం గర్వకారణం అన్నారు.

## మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టల్ విడుదల

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి కోటి సంతకాల సేకరణ ప్రజాఉద్యమం పోస్టర్లను

మైదుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, గౌరవనీయులు, పెద్దలు, వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు శనివారం ఆవిష్కరించారు.

ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.బి

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘం నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో అంబేద్కర్ గారు మీరైనా ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లు మరియు ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికటీ మరియు సీజ్ చేసే విధంగా జిల్లా విద్య అధికారులకు మనసును ఇవ్వండిఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు మరియుప్రైవేట్ పాఠశాలల ను సిజ్ చేసే విధంగా జిల్లా విద్యాధికారులకి మంచి మనసు ఇవ్వండి అని విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ కృష్ణ శేఖర్ ఆఫ్రిది రఘు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లు మరియు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని జిల్లా విద్యాధికారులకి ఫిర్యాదు చేయగా వారు కొన్ని రోజుల కిందట వివిధ పాఠశాలలను విచారణ చేయడం జరిగింది నెలలు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని విద్యార్థి సంఘాలుగా మేము వెళ్లి డీఈవో ను అడిగితే ఈరోజు చేస్తాం రేపు చేస్తాం అని వారు కల్లబొల్లి మాటలు చెబుతూ కాలాన్ని వెళ్ళదీయడం జరుగుతుందని విద్యార్థుల ప్రాణాలు గాలికి వదిలేసి వారి పనులే చూసుకోవడం సరైనది కాదు అని అదేవిధంగా కనీసం వీటికి పర్మిషన్ ఇచ్చినటువంటి ఎంఈఓ 1ను పైన ఎలాంటి చర్య తీసుకోకపోవడం అంటే బాధాకరమని కావున ఇకనైనా విద్యాధికారులు దీనిపైన స్పందించి ఎంఈఓ 1 సస్పెండ్ చేసి మౌలిక వస్తుల్లేని మరియు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలల ను మరియు నవోదయ కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# జాతీయ పునర్నిర్మాణమే ఏబీవీపీ లక్ష్యం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్నీ కళ్యాణ మండపంలో విభాగ్ అభ్యస వర్గ నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే కంటి వైద్యశాల అధినేత డాక్టర్ హేమంత్ కుమార్ గారిచే ముందుగా స్వామి వివేకానంద సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హేమంత్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఏబీవీపీని వేదికగా చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ గారు ప్రసంగిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 1949 జులై 09 వ తేదీన కేవలం ఐదు మంది విద్యార్థులతో న్యూ ఢిల్లీ ప్రారంభమై మన దేశంలోనే కాకుండా నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించింది. అన్నారు. ఏబీవీపీ నిర్మాణాత్మక కార్యక్రమాలు అయినా జాతీయ భావం దేశభక్తి జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతూ దేశ సేవలో విద్యార్థులను పాల్గొనే విధంగా కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా విద్యారంగ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుండి పోరాడి సాధిస్తుందన్నారు. అలాగే సేవరంగాలలో ఉచిత కోచింగ్ సెంటర్లు , బ్లడ్ డొనేషన్స్, రక్తదాన కార్యక్రమాలు , వరద సహాయలు మరియు కరోనా విపత్కర పరిస్థితులలో కూడా ఏబీవీపీ కార్యకర్తలు తమ వంతు తోడ్పాటు అందించారన్నారు. విశ్వవిద్యాలయాలలో ర్యాగింగ్ ను అడ్డుకుంటుందన్నారు. అలాగే ఏబీవీపీ విభాగ ప్రముక్ ఏబీవీపీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు కోరుతో పదివేల మంది ఏబీవీపీ కార్యకర్తలతో చలో కాశ్మీర్ పేరుతో ఏబీవీపీ ఉగ్రవాదులకు సవాల్ విసిరి జమ్ము కాశ్మీర్లో లాల్ చౌక్ లో భారత జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. అలాగే ఏబీవీపీ రాజ్యాంగ రచనలో సలహాలు సూచనలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ ఎర్రిస్వామి, జిల్లా కన్వీనర్ లు వీరేష్, యుగంధర్, చంద్రశేఖర్ , మారుతి తదితరులు పాల్గొన్నారు



## వనపర్తి 31 వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారం .అప్పు కట్టి ఓట్లు అడగండి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

కాంగ్రెస్ తప్పుడు హామీల పై ప్రజల్లో వ్యతిరేకత.టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 66 అబద్ధాలు మోసాల పైన వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ బాకీ కార్డు లో ఉన్న బాకీ ని తెలంగాణ ప్రజలకు తీర్చి ఓట్లు అడగాలని కోరుతూ వనపర్తి పట్టణ మున్సిపాలిటీలోని 31 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగింది. ఆయన ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ప్రచారంలో ఇంటింటా ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కి ప్రజల బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా మాయ మాటలు చెప్పి చేతకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అందుకే ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు బలంగా చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారానికి మద్దతు పలుకుతూ 31 వ వార్డు బసవన్న గడ్డ ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ చేపట్టిన బాకీ కార్డు కార్యక్రమానికి అపూర్వస్మందరం లభించింది. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించిందని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కార్యాలయాలు, ప్రభుత్వ ఉద్యోగాలు రైతు బంధు పథకం కింద రైతులకు మాట తప్పకుండా ఐదువేల రూపాయలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, రైతు బంధు పథకం తో పాటు రైతులు ఏ విధంగా చనిపోయిన కూడా ఐదు లక్షల రూపాయలను వెంటనే రైతుల అకౌంట్లో జమ చేసిన ఏకైక వ్యక్తిగా ప్రపంచ దేశాలలోని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు దక్కిందని ఈ సందర్భంగా షేక్ జాంగిర్ 31 వ వార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు, ఈ మధ్యకాలంలో వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం అయినప్పటికీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పైన ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొడుతూ ఎమ్మెల్యే చేసిన పనులను ప్రజలకు వివరించారు, ఎక్కడ ఏమి పని చేశాడు ఎమ్మెల్యే చెప్పాలని ప్రజలను ఆయన ప్రశ్నించారు, గతంలోనే జరిగిన అభివృద్ధి కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలల కాలం గడిచినా కూడా ఎక్కడ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆయన 31 వ వార్డు ప్రజలకు వివరించారు, ఇప్పటికైనా ప్రజలు గమనించి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం స్థానిక ఎన్నికల తో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కూడా 2029 లో తెలంగాణలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన భీమా వ్యక్తం చేశారు, మాయమాటలకు స్వస్తి పలికి ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## చేపలను మింగుతున్న కాలుష్యం !

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷–రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు.

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని

మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సీఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.

# రాజకీయం అంటే ఇంతేనా?

**చేతిలో రారాజు అధికారముంటే,**

**నేరచరితులైనాసామంతరాజులే!.**

ఏపీలో రూ. 3,570 కోట్ల లిక్కర్ స్కాంలో జైలుకెళ్లి బెయిల్ పై బయటకొచ్చిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి మన ప్రధాని మోదీ అరుదైన గౌరవం ఇచ్చి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు.అమెరికా లో అక్టోబరు27నుంచి జరగ బోయే ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమా వేశానికి 16 మంది సభ్యుల భారత బృందంలో మిథున్ రెడ్డి పేరును చేర్చి సంచలనం కలిగించారు.

టీడీపీ, జనసేన ఎంపీలు ఉన్నప్ప టికీ వారిలో ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి చోటు కల్పించడం ఆశ్చర్యమనే చెప్పాలి. ఈ ప్రకటన వచ్చిన వెంటనే మిథున్ రెడ్డి తన పాస్ పోర్టు కోసం కోర్టుకు కూడా వెళ్లారు.ప్రతిపక్షాలకు అవకాశం కల్పించాలని అనుకుంటే జైలుకెళ్లి తాజాగా బెయిల్ పైబయటకొచ్చిన మిథున్ రెడ్డికి కాకుండా వైసీపీలో వేరొకరికి చోటు కల్పించి ఉంటే విమర్శలు తలెత్తేవి కావు. కోట్లు కొల్లగొట్టిన నేర చరిత్రులంటేమోదీకి మహా ఇష్టమనేది జగన్ రెడ్డి ఉదంతమే పెద్ద ఉదాహరణ. సీబీఐ, ఈడీ కేసుల్లో చిక్కుకుని 16 నెలలు జైలు చేసిన జగన్.. పుష్కరకాలంగా బెయిల్ పై తిరుగుతూ కోర్టు మెట్లు సైతం ఎక్కడం లేదంటే అది మన మోదీ మహత్యమని దేశప్రజలకు కరతలా మలకమే..మిథున్ రెడ్డి విషయంలో మోదీ, ఇలా వల్లమా లిన ప్రేమ ఒలకబోయడంలో అంతరార్థం లేకపోలేదు. వైసీపీలో జగన్ తర్వాత అంతటి ఆర్థిక,అంగ బలం ఉన్న నాయకుడు మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కావడమే. అటువంటి పెద్దిరెడ్డితమ కేసుల నుంచి బయట పడటం కోసం బీజేపీలో చేరేందుకు రాయ బారాలు నడుపుతున్నారనే వదంతులు గతంలో వచ్చాయి.

ఈ నేపథ్యంలోనే దానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనడానికి తార్కా ణంగా మిథున్ రెడ్డిని ఐక్యరాజ్య సమితికి వెళ్లే బృందంలో కలిపే శారనే వాదనలు రాజకీయ వర్గాల్లోవినిపిస్తున్నాయి. ఈ బృందానికి బీజేపీఎంపీ పురంధే శ్వరి నాయకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే..అమెరికాలో మిథున్ రెడ్డిని చూసిన ఎన్నారైలు ఈయన మొన్నటిదాకా జైల్లో ఉన్నాడు కదా.. ఇంతకంటే ఇండి యాలో మంచోడే దొరకలేదా అని ఆశ్చర్యపోక మానరు. ఎవరేమను కున్నా..

ఇటువంటి లత్తుకోరు రాజకీయాలు బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అనేది మరో సారి రుజువయింది. కూటమి ప్రభు త్వం పట్టుకుని జైల్లో పెట్టించిన మిథున్ రెడ్డికి కూటమిలో భాగంగా ఉన్న బీజేపీ అధిష్టానం అగ్రనేత తీసు కున్న ఈ నిర్ణయం మోదీ భజన చేస్తున్న టీడీపీ, జనసేన నాయకు లకు, శ్రేణులకు మింగుడుపడని అంశంగా పరిణమించింది.

రూ. 3,570 కోట్లం బిగ్ బాస్ కు చేరవేసిన మిథున్ రెడ్డి లిక్కర్ కేసు కూడా ఇక మూలనపడబోతుంద నడంలో ఎలాంటి సందేహం అక్క ర్లేదు. నిజమేగా!

# కిరణ్ అబ్బవరం కే- ర్యాంప్.. ఎంత వసూలు చేయాలంటే?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. క సినిమాతో రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అబ్బవరం.. ఒక్కసారిగా యమా క్రేజ్ సొంతం చేసుకున్నారు. క కలిసొచ్చిందనే ఉద్దేశంతో ఆ పదం ఇప్పుడు కే- ర్యాంప్ టైటిల్ లో పెట్టినట్లు ఉన్నారు.

జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ త్వరలో రిలీజ్ కానుంది. దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. అందుకు తగ్గట్లే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు సంబంధించి థియేట్రికల్ బిజినెస్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

ఆంధ్ర (6 ప్రాంతాలు)- రూ.3 కోట్లు

సీడెడ్ - రూ.1.25 కోట్లు

నైజాం - రూ.2 కోట్లు

రెస్టాఫ్ ఇండియా - రూ.45 లక్షలు

మొత్తం- రూ.6.75 లక్షలు

అయితే కే- ర్యాంప్ థియేట్రికల్ బిజినెస్ అలా జరగ్గా.. బాక్సాఫీస్ వద్ద హిట్ స్టేటస్ సాధించాలంటే సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.8 కోట్ల షేర్ వసూలు చేయాలట. అది చిన్న నంబర్ అనే చెప్పాలి. కిరణ్ అబ్బవరానికి ఇప్పుడు మంచి క్రేజ్ ఉంది. సినిమాకు కనుక పాజిటివ్ టాక్ వస్తే.. రూ.8 కోట్లు వసూలు చేసి క్లీన్ హిట్ గా నిలవనుంది.

కాగా.. మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ అయింది. అనౌన్స్మెంట్ నుంచే పాజిటివ్ హైప్ ఏర్పడింది. మేకర్స్ దాన్ని మంచిగా కాపాడుకుంటూ వస్తున్నారు. వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. క్రేజీ పోస్టర్స్ ను రిలీజ్ చేస్తున్నారు.



# 'చీకట్లో' వెబ్ మూవీ

శోభితా ధూళిపాల తన నటనతో ఇప్పటికే తెలుగుతో పాటు బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'మేడ్ ఇన్ హెవెన్' లాంటి సిరీస్‌లతో ఆమె గ్లోబల్ లెవెల్లో గుర్తింపు పొందింది.ఏ ఇండస్ట్రీలో అయినా ఒక పెద్ద స్టార్ కుటుంబంతో సంబంధం ఉన్న వారిపై ఫోకస్ ఎక్కువగానే ఉంటుంది. ఇప్పుడు అదే కోవలోకి వస్తోంది శోభితా ధూళిపాల కొత్త వెబ్ మూవీ. ఆమె కెరీర్‌ను సురేష్ ప్రొడక్షన్స్ వంటి అగ్ర సంస్థ నిర్మిస్తుండటం, దానికి సంబంధించిన టైటిల్ కూడా చాలా మిస్టీరియస్‌గా ఉండటంతో ఒక కొత్త చర్చ మొదలైంది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటి ఆ టైటిల్ వెనుక ఉన్న కథేంటి అనే వివరాల్లోకి వెళితే..శోభితా ధూళిపాల తన నటనతో ఇప్పటికే తెలుగుతో పాటు బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'మేడ్ ఇన్ హెవెన్' లాంటి సిరీస్‌లతో ఆమె గ్లోబల్ లెవెల్లో గుర్తింపు పొందింది. ఇలాంటి సమయంలో, ఆమె సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఒక వెబ్ మూవీ కమిట్ అవ్వడం సో స్పెషల్. సురేష్ బాబు మామ నుంచి ఎలాంటి సపోర్ట్ అందుకుంటాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఇప్పుడు శోభిత కోసం ఓ ప్రాజెక్టును సెట్ చేయడం విశేషం.ఈ వెబ్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నది శరణ్ కొప్పిశెట్టి. ఈ దర్శకుడు గతంలో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న 'తిమ్మరుసు' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. అలాంటి ఎక్స్‌పీరియన్స్ ఉన్న దర్శకుడు, శోభితా ధూళిపాలకు ఎలాంటి కథను సిద్ధం చేశాడనేది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ వెబ్ మూవీకి సంబంధించి టైటిల్ కూడా ఫిక్స్ అయినట్లు సమాచారం.ఆ టైటిల్ 'చీకట్లో'. టైటిల్‌లో ఉన్న మిస్టరీ థ్రిల్ చూస్తుంటే, శోభితా ధూళిపాల ఈ చిత్రంలో ఒక డిఫరెంట్ రోల్‌లో కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలుగుతో పాటు, ఈ సినిమాను ఏకంగా దాదాపు 18 భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ వెబ్ మూవీని అమెజాన్ ప్రైమ్ వీడియోలో డైరెక్ట్‌గా విడుదల చేయనున్నారు.ఒకేసారి ఓటీటీలో ఒక సినిమాను 18 భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేయడం అనేది ఇండియన్ ఓటీటీ చరిత్రలోనే తొలిసారి అని చెబుతున్నారు. ఇది సురేష్ ప్రొడక్షన్స్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంగా భావించవచ్చు. ఇన్ని భాషల్లో డబ్ చేయడం ద్వారా, ఈ సినిమాను గ్లోబల్ ప్రేక్షకులకు తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది.శోభితా ధూళిపాల, సురేష్ ప్రొడక్షన్స్, దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి కాంబినేషన్‌లో వస్తున్న ఈ 'చీకట్లో' వెబ్ మూవీపై అంచనాలు పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమా నవంబరు నెలలో అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ వెబ్ మూవీ ప్రేక్షకుల దృష్టిని ఎంతవరకు ఆకర్షిస్తుంది, ముఖ్యంగా గ్లోబల్ ఆడియన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

# ప్రేమంటే మూవీ నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.




# త్రివిక్రమ్-వెంకీ కాంబో

హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్‌నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.






# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.



# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ములఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది.

ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,